మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక


విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ
విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దినపత్రికకు
తెలంగాణ రాష్ట్రం లోని అన్ని
జిల్లా, మండల కేంద్రాలలో
విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం
Ph: 9912580066

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :336 ఎడిటర్: గొడిశాల సోమయ్య మంగళవారం 06-05-2025 పేజీలు :8 వెల : 3 రూ

## అన్ని రాష్ట్రాలకు కేంద్ర హోం శాఖ ఆదేశం



ఉగ్రవాదుల ఎరివేతలో భాగంగా పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలపై భారత్ దాడి చేయాలని డిసైడ్ అయింది. ఆ విషయాన్ని స్వయంగా ప్రధాని మోదీనే ప్రకటించారు. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత.. స్పందిస్తూ ఉగ్రవాదులను, వారి వెనకున్న వారిని వెతికి వెతికి వేటాడుతాం అని అన్నారు. ఆ తర్వాత పాక్‌పై కొన్ని చర్యలు తీసుకున్నారు. దీంతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు చోటు చేసుకున్నాయి. యుద్ధం జరిగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇప్పటికే ప్రధాని మోదీ త్రివిధ దళాల అధిపతులతో సమావేశాలు కూడా నిర్వహించారు. ఈ క్రమంలోనే సోమవారం కేంద్ర హోం శాఖ కీలక అన్ని రాష్ట్రాలకు కీలక ఆదేశాలు జారీ చేసింది. వైమానిక దాడులపై అవగాహన కోసం ఈ నెల 7న అంటే బుధవారం రోజు మాక్ డ్రిల్ నిర్వహించాలని ఆదేశించింది. అత్యవసర పరిస్థితుల్లో ఎలా వ్యవహరించాలి, పౌరులు భద్రతా చర్యలు ఎలా 2లో

## ప్రధాని మోదీతో సమావేశమైన రాహుల్ గాంధీ..



కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీని పిఎంఓలో కలిశారు. సీబీఐ డైరెక్టర్ నియామకానికి సంబంధించి పీఎంఓలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రధాని మోదీ, రాహుల్ గాంధీతో పాటు, భారత ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా కూడా ఉన్నారు. %జదీ×% డైరెక్టర్‌ను కేబినెట్ నియామకాల కమిటీ (%ూజజ%) నియమిస్తుంది.ఈ ఉన్నత స్థాయి కమిటీలో ప్రధానమంత్రి, భారత ప్రధాన న్యాయమూర్తి, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు సభ్యులుగా ఉంటారు. ఈ కమిటీ %జదీ×% డైరెక్టర్ పదవికి ఒక పేరును ఆమోదిస్తుంది. ప్రస్తుతం %జదీ×% డైరెక్టర్ ప్రవీణ్ సూద్ పదవీకాలం మే 25తో ముగియనుంది. ఆయన తర్వాత దేశానికి తదుపరి సీబీఐ డైరెక్టర్ ఎవరు అనే దానిపై చర్చలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలోనే ఏసీసీ సమావేశం జరిగింది.ప్రవీణ్ సూద్ మే 2023లో సీబీఐ డైరెక్టర్‌గా 2లో

# ప్రతి రైతుకు యూనీ కోడ్




- కేంద్ర వ్యవసాయ పథకాల కోసం ఫార్మర్ రిజిస్ట్రీ
- కేంద్ర ప్రభుత్వ పథకాలతో అనుసంధానం

కేంద్ర ప్రభుత్వం దేశంలో ప్రతి పౌరుడికి ఆధార్ కార్డు జారీ చేసిన తరహాలోనే ప్రతి రైతుకు "రైతు విశిష్ట సంఖ్య" ఫార్మర్ యూనీ కోడ్‌ను ఇవ్వాలని నిర్ణయించింది. ఇందుకు ఈ నెల 5 నుంచి ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమాన్ని చేపట్టింది. కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుకు ఈ ఫార్మర్ రిజిస్ట్రేషన్‌ను అనుసంధానం చేస్తారు. పీఎం కిసాన్, తదితర వ్యవసాయాధారిత కేంద్ర పథకాల వర్తింపులో ఈ కార్డు కీలకపాత్ర వహించనున్నది. మే 5 నుంచి జూన్ 6 వరకు రైతులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం సూచించింది. ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమం అమలుకు వ్యవసాయ విస్తరణ అధికారులు నిర్ణీత షెడ్యూల్ మేరకు ఆయా గ్రామాల్లో పర్యటించి రైతుల పేర్లను నమోదు చేసుకుంటారు. ఏఈవోలు గ్రామానికి వచ్చినప్పుడు గాని, మీసేవ ద్వారాగాని వెబ్‌సైట్‌లో లాగిన్ అయి రైతు తన ఆధార్ నంబర్‌ను పట్టాదారు పాస్‌పుస్తకం లేదా 1బిని ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. భూమి ఉన్న ప్రతి రైతు తన భూముల వివరాలను ఈ ఫార్మర్ రిజిస్ట్రీలో పొందుపర్చుకుని తన యాజమాన్య వివరాలను ఆధార్ సంఖ్యతో అనుసంధానం చేస్తే కేంద్ర ప్రభుత్వం దాని ఆధారంగా రైతు విశిష్ట సంఖ్య(ఫార్మర్ ఐడీ)ని ఇస్తుంది. 11 నెంబర్లతో కూడిన ఈ రైతు గుర్తింపు కార్డు కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుకు ఉపయోగపడుతుంది. రైతు భరోసా, రుణమాఫీతో సంబంధం లేదురాష్ట్ర రెవెన్యూశాఖ వద్ద ఉన్న భూ యాజమాన్య వివరాలను మాత్రమే ప్రామాణికంగా తీసుకుని దీనిని జారీ చేస్తారు. ఏ రకమైన యాజమాన్య హక్కును కొత్తగా కల్పించరు. రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన రైతు భరోసా, రుణమాఫీ తదితర పథకాలకు ఈ రైతు రిజిస్ట్రీ కార్యక్రమానికి ఏరకమైన సంబంధం లేదు. ఇలా నమోదు చేసుకోవాలిమీసేవ కేంద్రాలకు వెళ్లి వెబ్‌సైట్‌లో లాగిన్ అయిన తర్వాత రైతు తన ఆధార్ నంబర్‌ను నమోదు చేయాలి. ఆధార్‌కు లింకు చేసిన మొబైల్‌కు ఓటీపీ వస్తుంది. ఆ ఓటీపీని ఎంటర్ చేసిన తర్వాత రైతు మొబైల్ నంబర్‌ను ఎంటర్ చేయాల్సి ఉంటుంది. మరోసారి ఓటీపీ వచ్చిన తర్వాత మాత్రమే రైతు వివరాలు ఆన్‌లైన్‌లో డిస్‌ప్లే అవుతాయి. ఆ సర్వే నెంబర్లను సెలక్ట్‌చేసి సబ్మిట్ చేస్తే మరోసారి ఓటీపీ వస్తుంది. ఆ ఓటీపీ ఎంటర్ చేసిన తర్వాత రైతుకు 11 సంఖ్యల ఫార్మర్ రిజిస్ట్రీ నంబర్ జనరేట్ అవుతుంది. ఈ నంబర్ రైతు మొబైల్‌కు వస్తుంది. దీంతో ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియ పూర్తవుతుంది. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజ్ చేయాలనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టును చేపట్టింది. రైతులందరూ దీనిని సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయశాఖ కోరింది.

## ఎండ ప్రచండం



రోజురోజుకు పెరుగుతున్న ఎండ తీవ్రతతో ప్రజలు అల్లాడిపోతున్నారు. సోమవారం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లావ్యాప్తంగా ఉష్ణోగ్రతలు తారస్థాయికి చేరుకున్నాయి. వనపర్తి జిల్లా గోపాల్‌పేట, కొత్తకోటలో పెబ్బేరు లలో 42.4 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. మదనాపూర్‌లో 42.3, పాన్‌గల్‌లో 42.1, పెద్దమందడిలో 41.9, చిన్నంబావి, అమరచింత, శ్రీరంగాపూర్ లలో 41.5, ఆత్మకూరులో 41.3, ఘణపూర్‌లో 41.0, వీపనగండ్లలో 40.8, రేవల్లి, వనపర్తి లలో 40.6 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. అత్యల్పంగా వనపర్తిలో 24.3 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. జోగుళాంబ గద్వాల జిల్లా అలంపూర్‌లో 42 డిగ్రీలు, మల్దకల్‌లో 41.9, గట్టులో 41.8, గద్వాల, ఇటిక్యాలలో 41.6, కేటీదొడ్డిలో 41.5, అయిజలో 41.5, వడ్డేపల్లిలో 41.1, ధరూర్‌లో 41.1, ఉండవెల్లిలో 40.8, మానవపాడులో 37.3 డిగ్రీలుగా నమోదైంది. కనిష్ఠ ఉష్ణోగ్రతల 26.9 డిగ్రీలు నమోదైంది. నారాయణపేట జిల్లాలో గరిష్ఠంగా 39 డిగ్రీలు, కనిష్ఠంగా 26 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. నాగర్‌కర్నూల్ జిల్లాలో గరిష్ఠం 38 డిగ్రీలు, కనిష్ఠం 25 డిగ్రీలుగా నమోదైంది.

## మళ్లీ తగ్గిన బంగారం ధర..

బంగారం కొనేందుకు ఇవి మంచి రోజులే అనిపిస్తోంది. ఎదుకంటే గత నాలుగు రోజులుగా బంగారం ధరలు ఊహించని విధంగా తగ్గుముఖం పట్టాయి. నిన్నటితో పోల్చి



## భూ ప్రకంపనలు.. పరుగులు తీసిన ప్రజలు

కరీంనగర్, మే 05: ఉమ్మడి కరీంనగర్ జిల్లావ్యాప్తంగా భూప్రకంపనలు సంభవించాయి. జగిత్యాల, వేములవాడ, కరీంనగర్ ప్రాంతాల్లో ఒక్కసారిగా భూమి కంపించింది. ధర్మపురి, సిరిసిల్ల, సుల్తానాబాద్?లోనూ ప్రకంపనలు వచ్చాయి. రిక్టర్ స్కేలుపై 3.5గా భూకంప తీవ్రత నమోదైంది. దాదాపు ఐదు సెకన్లపాటు భూమి కంపించడంతో ప్రజలు తీవ్రభయాందోళనకు గురయ్యారు. ఇళ్లలోని సామగ్రి సైతం కదిలిపోవడంతో ఏ జరుగుతుందో అర్థంకాక భయంతో బయటకు పరుగులు తీశారు. ఉమ్మడి జిల్లాలో నాలుగు నెలల వ్యవధిలో ఇలా భూమి కంపించడం రెండోసారి కావడంతో స్థానికులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. మరి ముఖ్యంగా చొప్పదండి, గంగాధర, రామడుగు మండలాల్లో కొన్ని సెకన్ల పాటు ప్రకంపనలు వచ్చాయి. అలాగే నిర్మల్ జిల్లాలోనూ పలు చోట్ల భూప్రకంపనలు చోటుచేసుకున్నట్లు సమాచారం.మరోవైపు పాకిస్థాన్‌లో సైతం భూకంపం సంభవించింది. ఈ భూకంప తీవ్రత రిక్టర్ స్కేలుపై 4.2గా రికార్డయింది. సోమవారం సాయంత్రం 4 గంటలకు భూమి ప్రకంపించినట్లు జాతీయ భూకంపం సంస్థ వెల్లడించింది. ఖైబర్ ఫక్తున్‌ఖ్వా ప్రావిన్స్‌లో ఛిత్రాల్ 2లో

## ప్రధాని మోదీతో సమావేశమైన రాహుల్ గాంధీ..

నియమితులయ్యారు. ఆ సమయంలో ఆయన కర్ణాటక డీజీపీగా ఉన్నారు. 25 మే 2023న, ఆయన %జదీ×% డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఆ సమయంలో సూద్ సుబోధ్ జైస్వాల్ స్థానంలో వచ్చారు. ప్రవీణ్ సూద్ కర్ణాటక కేడర్ కు చెందిన 1986 బ్యాచ్ ఇండియన్ పోలీస్ సర్వీస్ (%ఖూా%) అధికారి. సీబీఐ డైరెక్టర్‌గా సూద్ పదవీకాలం మే 25తో ముగియనుంది. ఢిల్లీ స్పెషల్ పోలీస్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ (1946) ప్రకారం %జదీ×% డైరెక్టర్ నియమితులవుతారు. ఈ చట్టాన్ని 2013లో మార్చారు. ఈ సవరణ ప్రకారం, సీబీఐ చీఫ్ నియామకానికి ప్రధానమంత్రి, ప్రతిపక్ష నాయకుడు, భారత ప్రధాన న్యాయమూర్తితో కూడిన ముగ్గురు సభ్యుల కమిటీ సిఫార్సు తప్పనిసరి చేయాల్సి ఉంటుంది.

## అన్ని రాష్ట్రాలకు కేంద్ర హోం శాఖ ఆదేశం

పాటించాలనే విషయాలపై అవగాహన కోసం ఈ మాక్ డ్రిల్ నిర్వహించాలని ఆదేశించింది. పాకిస్తాన్‌తో తీవ్ర ఉద్రిక్తతల వేళ వైమానిక దాడులు జరిగితే పౌరులు తమను తాము ఎలా రక్షించుకోవాలన్న విషయంపై అవగాహన కల్పించేందుకు ఈ నెల 7వ తేదీన సివిల్ డిఫెన్స్ మాక్‌డ్రిల్స్ నిర్వహించాలని రాష్ట్రాలకు సూచించింది. విద్యార్థులకు ఈ విషయంలో శిక్షణ ఇవ్వాలని కోరింది. సైరన్ మోగగానే ఎలా రక్షణ చేసుకోవాలన్న విషయంపై మాక్‌డ్రిల్‌లో వివరిస్తారు. సరిహద్దు రాష్ట్రాల ప్రజలను ఇప్పటికే దీనిపై అప్రమత్తం చేశారు. సరిహద్దుల లోని విద్యార్థులకు ఇప్పటికే పూర్తిగా అవగాహన కల్పించారు. అత్యవసర సమయాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, శత్రువుల దృష్టి మరల్చడంపై అవగాహన కల్పిస్తారు. 1971 యుద్ధం తరువాత దేశంలో తొలిసారి ఈ స్థాయిలో మాక్‌డ్రిల్ నిర్వహిస్తున్నారు.

## మళ్లీ తగ్గిన బంగారం ధర..

చూస్తే బంగారం ధర మరింత తగ్గినట్లు కనిపిస్తోంది. ఈరోజు 24 క్యారెట్ల బంగారం ధర 1 గ్రాముకు రూ.9,550లు కాగా, 22 క్యారెట్ల బంగారం ధర 1 గ్రాము రూ.8,754లుగా ఉ ంది. ఇకపోతే,18 క్యారెట్ల బంగారం ధర1 గ్రాము రూ.7,163లుగా ఉంది. అయితే, బంగారం ధరలు తగ్గడానికి ప్రధాన కారణం అంతర్జాతీయ మార్కెట్ ప్రభావమే అంటున్నారు విశ్లేషకులు. ఈ కారణంగా కూడా బంగారం ధరలు దిగి వస్తున్నాయి. ప్రధానంగా డాలర్ బలపడటంతో పాటు స్టాక్ మార్కెట్లు బలపడటం కూడా బంగారం ధరలు తగ్గడానికి ఒక పరోక్ష కారణంగా చెప్పవచ్చు.ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.87,690, 24 క్యారెట్ల ధర రూ.95,650 గా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.87,540, 24 క్యారెట్ల ధర రూ.95,500 గా ఉంది.చెన్నైలో 22 క్యారెట్ల ధర రూ.87,540, 24 క్యారెట్ల రేటు రూ.95,500 గా ఉంది.బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.87,540, 24 క్యారెట్ల ధర రూ.95,500 గా ఉంది.హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.87,540, 24 క్యారెట్ల ధర రూ.95,500 గా 4ఉంది. విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.87,540, 24 క్యారెట్ల ధర రూ.95,500 గా ఉంది.

## డిసిసి పదవి మైనారిటీకి కేటాయించండి



**హనుమకొండ, మే 5 ( నమస్తే హైదరాబాద్)** హనుమకొండ జిల్లా డిసిసి పదవి మైనార్టీలకు అవకాశం కల్పించాలని టిపిసిసి మాజీ కార్యదర్శి కోరారు. 35 సంవత్సరాల నుండి ఒక్కసారి కూడా మైనారిటీలకు డిసిసి అధ్యక్షులు పదవి కాంగ్రెస్ అధిష్టానం ఇవ్వలేదని, రానున్న స్థానిక సంస్థ ఎన్నికలకు సమర్థుడైన నాయకుడు అవసరమని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ వ్యవహారాల ఇన్చార్జ్ మాజీ ఎంపీ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనిమల్ల రేవంత్ రెడ్డి లను ఆయన కోరారు. ఒకే ఒక అవకాశం హన్మకొండ డిసిసి పదవి మైనార్టీలకు కట్టి పెట్టండని, మైనార్టీలు అంటే కాంగ్రెస్ కాంగ్రెస్ అంటే మైనార్టీలని, 10 సంవత్సరాలు అధికారంలో లేకున్నా కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటూ కాంగ్రెస్ ఓటు బ్యాంకు ను చెక్కు చెదరనీయకుండా కాపాడింది మైనార్టీలే అని తెలిపారు. కావున పార్టీ పెద్దలు ఒక అవకాశం తనకు కేటాయించాలని సయ్యద్ రజాలి కోరారు.

# భూ ప్రకంపనలు.. పరుగులు తీసిన ప్రజలు

జిల్లాలో ఈ భూకంపం సంభవించిందని స్థానిక మీడియా వెల్లడించింది. భూ ఉపరితలం నుంచి 10 కిలోమీటర్ల దిగువన ఈ భూమిలో కదలికలు చోటు చేసుకున్నాయని తెలిపింది. ఆఫ్ఘనిస్తాన్, తజకిస్తాన్ సరిహద్దుల్లో ఛిత్రాల్ జిల్లా ఉంటుంది. ఈ భూప్రకంపనలు రెండు దేశాల్లో నమోదయ్యాయి. భూకంపం సంభవించిన వెంటనే స్థానికులు తీవ్ర భయాందోళనలతో ఇళ్లల్లో నుంచి బయటికి పరుగులు తీశారు.

## ఫ్లైఓవర్‌ను ప్రారంభించిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** చందానగర్ నుండి అశోక్ నగర్ వరకు 172.5 కోట్ల అంచనావ్యయంతో 1.65 కిలోమీటర్ల మేర పొడవు,6 లైన్ల బ్రిడ్జి,6 లైన్ల సర్వీస్ రోడ్డు తో కూడిన నూతనంగా నిర్మించిన ఫ్లై ఓవర్ ను బిహెచ్ఈఎల్ చౌరస్తాలో నూతనంగా నిర్మించిన ఫ్లైఓవర్‌ని సోమవారం కేంద్ర రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్‌గడ్కరీ కేంద్ర బొగ్గు గనుల సహాయ శాఖ మంత్రి,బిజెపి రాష్ట్ర అధ్యక్షులుకిషన్ రెడ్డి ,చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి ,మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు ,రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి , దామోదర్ రాజానర్సింహ , కొండా సురేఖ , ఎమ్మెల్సీ అంజి రెడ్డి , పీఏసీ చైర్మన్,శేరిలింగంపల్లి శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ, పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,శేరిలింగంపల్లి బిజెపి ఇంచార్జి రవికుమార్ యాదవ్ ,కార్పొరేటర్లు మంజుల రఘునాథ్ రెడ్డి ,రాగం నాగేందర్ యాదవ్ ,ఉప్పలపాటి శ్రీకాంత్,గంగాధర్ రెడ్డి లతో కలిసి ప్రారంభించి జాతికి అంకితం చేశారు. ఫ్లైఓవర్ ప్రారంభించిన అనంతరం ఫ్లైఓవర్ పైనుంచి చందానగర్ వరకు వెళ్లి యూటర్న్ తీసుకొని రోడ్డు మార్గంలో ఇక్రిశాట్‌కి వెళ్లి అక్కడి నుంచి హెలికాప్టర్‌లో హైదరాబాద్‌కి వెళ్లారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పీఎం సడక్ యోజన కింద దేశవ్యాప్తంగా రోడ్లు నిర్మిస్తోందని చెప్పారు. రహదారులు మెరుగ్గా ఉండే దేశాన్నే అభివృద్ధి చెందిన దేశంగా భావిస్తారని పేర్కొన్నారు. వ్యవసాయం, ఉపాధి, రవాణా, మౌలిక వసతులు అనే 4 అంశాలు దేశాభివృద్ధిని నిర్దేశిస్తాయన్నారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉ ందని తెలిపారు.హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్య తగ్గించేందుకు ఎన్నో ప్రాజెక్టులు చేపట్టామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి, డివిజన్ అధ్యక్షుడు నర్సింగ్‌గౌడ్, నాయకులు పాండురంగారెడ్డి, దేవేందర్‌యాదవ్, బుచ్చిరెడ్డి, మల్లారెడ్డి, ఇంద్రారెడ్డి, ఐల్లేశ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్ లో ఉన్న ప్రతి కాలనీని అభివృద్ధి చేస్తాం : జగదీశ్వర్ గౌడ్



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రతి కాలనీ, బస్తీ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యుడు వి జగదీశ్వర్ గౌడ్ అన్నారు. హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని హుడా కాలనీ విద్యా వాణి పాఠశాలలో చేపటాల్సిన నాలా పనులను ఇంజనీరింగ్, హెచ్.ఎం.డబ్లు.ఎస్.ఎస్.బి, ఇరిగేషన్ శాఖ ఏఈలు, అనిల్ కుమార్ తో కలిసి జగదీశ్వర్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలనకు నిదర్శనంగా కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలనను సాగిస్తుందని అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రతి కాలనీ, బస్తీలో పర్యటించి సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

## డివిజన్ లోని అన్ని కాలనీ అభివృద్ధికి కృషి : కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** మియాపూర్ డివిజన్ పరిధిలోని జయప్రకాష్ నారాయణ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కు నియమితులైన నూతన కార్యవర్గ సభ్యులను సోమవారం మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను కార్పొరేటర్ శాలువాతో ఉప్పలపాటి సన్మానించి, అభినందించారు. ఈ సందర్భంగా వారికి కార్పొరేటర్ ఉ ప్పలపాటి శుభాకాంక్షలు తెలియజేశారు. జయప్రకాష్ నారాయణ నగర్ కాలనీని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జయప్రకాష్ నారాయణ నగర్ కాలనీ అధ్యక్షులు మోహన్ రావు, కార్యవర్గ సభ్యులు కోటి రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, అంజయ్యా,సూర్యనారాయణ, బసవేశ్వరావు, జీవన్, సీతాకుమారి, మంజుల, జగదీశ్వర్ రావు, లక్ష్మారెడ్డి, మోహన్ రెడ్డి, శైలేష్ రెడ్డి,శ్రీధరాచారి, వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

---

## భారతదేశ భయంతో దాకున్న ఉగ్రవాది హాఫీజ్ సయీాద్.



జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి తర్వాత పాకిస్తాన్ ఉగ్రవాదులలో భయాందోళనలు నెలకొన్నాయి. పాకిస్తాన్‌లోని చిన్న, పెద్ద ఉగ్రవాదులందరూ భారతదేశ భయంతో అండర్‌గ్రౌండ్‌లోకి వెళ్లిపోయారు. ఈ జాబితాలో లష్కరే తోయిబాకు చెందిన హాఫీజ్ సయీద్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. అయితే ఉగ్రవాది హాఫీజ్ సయీద్ పంజాబ్ ప్రావిన్స్‌లో దాక్కున్నట్లు సమాచారం. ఇంతలో, సయీద్ కుమారుడు తల్హా తన తండ్రి గురించి సంచలన విషయాన్ని వెల్లడించాడు. లాహోర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో తల్హా మాట్లాడుతూ, తన తండ్రి భారతదేశం రాడార్‌లో ఉన్నారని అన్నారు. భారత ప్రభుత్వం ప్రతిరోజూ అతనికి వ్యతిరేకంగా ప్రచారం ప్రారంభిస్తుంది. కానీ అతనికి ఏమీ జరగదన్నారు. హాఫీజ్ సయీద్ ఇప్పుడు సురక్షితంగా ఉన్నాడని, ఎవరూ అతనికి హాని చేయలేరని తల్హా తెలిపారు. లాహోర్‌లో జరిగిన ఒక ర్యాలీలో తల్హా మాట్లాడుతూ, భారతదేశంలో తన తండ్రిని లక్ష్యంగా చేసుకున్నారు. వారిని ఉగ్రవాదులు అంటున్నారు. అతనిపై తప్పుడు కేసులు బనాయించారు. కానీ అతనిపై ఎటువంటి చర్యలు తీసుకోలేరన్నారు.

ప్రస్తుత దాడుల్లో తన తండ్రి పేరును ఉద్దేశపూర్వకంగా లాగుతున్నారని తల్హా అన్నారు. వీటన్నిటితో తన తండ్రికి సంబంధం లేదని,. భారత ప్రభుత్వం ప్రచారం ద్వారా ఆయన పేరును కించపరుస్తోందన్నారు. తన తండ్రి నిర్దోషి అని చెబుతూ, తనపై ఉన్న కేసులన్నీ తప్పుడువని తల్హా సయీద్ అన్నారు. తన పనిని బాధ్యతాయుతంగా చేస్తాడని తెలిపాడు. ర్యాలీలో ఉన్న ప్రజలను రెచ్చగొడుతూ తల్హా మాట్లాడుతూ, మేము యుద్ధం కోరుకోవడం లేదని, కానీ యుద్ధం ప్రారంభమైతే మేము వెనక్కి తగ్గబోమని అన్నారు. స్వర్గం కత్తులతోనే ఉంటుంది. స్వర్గాన్ని కత్తితో మాత్రమే పొందగలమన్నారు.

తల్హా తన తండ్రి హాఫీజ్ సయీద్‌కు బహిరంగంగా మద్దతు ఇవ్వడం ఇదే మొదటిసారి కాదు. ఇటీవలే, తల్హాకు లష్కరే తోయిబాలో ఆర్థిక శాఖ కమాండ్ అప్పగించింది. హాఫీజ్ సయీద్ తన కుర్చీని తల్హాకు అప్పగించడానికి సిద్ధమవుతున్నాడు. తల్హా రాత్రిపూట తన ర్యాలీని నిర్వహిస్తాడు. అక్కడ అతను పాకిస్తాన్ ప్రజలను భారతదేశంపై విషం చిమ్ముతూ రెచ్చగొడుతాడు.


3 నమస్తే హైదరాబాద్ మంగళవారం మే 06-2025

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అన్నదాతల అవగాహన కార్యక్రమం



**నమస్తే హైదరాబాద్ :** రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు, అన్నదాతల అవగాహన కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ అన్నారు. సోమవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఈనెల 5 నుండి జూన్ 13 వరకు అన్నదాతలకు అవగాహన కార్యక్రమాలను ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలచే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తక్కువ యూరియా వాడాలని, సాగు ఖర్చును తగ్గించాలని, అవసరం మేరకే రసాయనాలు వినియోగించాలని, నేల తల్లి ఆరోగ్యాన్ని కాపాడాలని, రసీదును భద్రపరచాలని, కష్టకాలంలో నష్టపరిహారాన్ని పొందాలని, సాగునీటిని ఆదా చేయాలని, భావితరాలకు అందించాలని, పంట మార్పిడి పాటించాలని, సుస్థిర ఆదాయాన్ని పొందాలని, చెట్లను పెంచాలని, పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. రైతులకు ఎలాంటి సందేహాలు ఉన్న గ్రామాల్లోని ఏ ఈ ఓ లను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ జిల్లా వ్యవసాయ అధికారిని శాంతి నిర్మల, మండల వ్యవసాయ అధికారిని శ్రీ ఉమా, శాస్త్రవేత్తలు డాక్టర్ హిందూధర్, డాక్టర్ ప్రసూన, ఏ ఈ ఓ లు పృథ్వీరాజ్, దివ్య, జెస్సి, తిరుమలరావు, కావ్య శ్రీ, రాకేష్, రైతులు పాల్గొన్నారు.

# సబితా ఇంద్రారెడ్డికి కొమిరిశెట్టి సాయిబాబా శుభాకాంక్షలు



**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, మహేశ్వరం శాసనసభ్యురాలు పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి జన్మదిన వేడుకలకు శేరిలింగంపల్లి సీనియర్ నాయకుడు, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా హాజరై సబితా ఇంద్రారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రా రెడ్డిని శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందజేశారు. ఈ కార్యక్రమంలో దారుకుపల్లి నరేష్, రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసును ఛేదించిన పోలీసులు నిందితులను రిమాండ్ తరలింపు.




**నమస్తే హైదరాబాద్ :** తుర్కపల్లి మండలం గోపాల్పూర్ గ్రామంలో ఈనెల 1 వ తేదీన జరిగిన యువకుని హత్య కేసును పోలీసులు ఛేదించారు. సోమవారం తుర్కపల్లి పోలీస్ స్టేషన్లో యాదగిరిగుట్ట రూరల్ సీఐ కొండలరావు, తుర్కపల్లి ఎస్సై తక్యుద్దీన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సీఐ మాట్లాడుతూ తుర్కపల్లి మండలం గోపాల్పూర్ గ్రామానికి చెందిన దాసారం సాయికుమార్ (25) ఈ నెల ఒకటవ తేదీ నుండి కనిపించడం లేదని తండ్రి దాసారం రాములు తుర్కపల్లి పోలీస్ స్టేషన్లో ఈనెల రెండవ తేదీన ఫిర్యాదు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. దీంతో మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని విచారణ లో భాగంగా గోపాల్ పురం గ్రామానికి వెళ్లి క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ చేపట్టినట్లు తెలిపారు. విచారణలో లభించిన ఆధారాలతో పోలీసులు అదే గ్రామానికి చెందిన తలారి ఆంజనేయులు అదుపులోకి తీసుకొని విచారించినట్లు తెలిపారు. గత కొంత కాలంగా యువకుడు సాయికుమార్ తన భార్యను వేధింపులకు గురి చేస్తున్నాడని, అందుకే సదరు యువకుని ఈనెల 1వ తేదీన చంపేశానని, నిందితుడు తలారి ఆంజనేయులు ఒప్పుకున్నాడని తెలిపారు. మరో ముగ్గురు నిందితులు గువ్వ రమేష్, తలారి కొండయ్య, తలారి వెంకటేష్ సహాయంతో నిందితుడు తలారి ఆంజనేయులు యువకుడు సాయికుమార్ ను ఐరన్ పైపుతో కొట్టి, డ్రిప్పు పైపు టవాల్తో గొంతు నలిమి చంపానని వెల్లడించారు. అనంతరం యువకుడు డెడ్ బాడీని ములుగు మండలం సింగన్నగూడెం శివారులో ఓ వంతెన కింద పడేసి డీజిల్ పోసి కాల్ చేసామని తెలిపారు. దీంతో ఈ నెల నాలుగవ తేదీన గోపాలపురం గ్రామంలో ప్రధాన నిందితుడు తలారి ఆంజనేయులు తో పాటు హత్యకు సహకరించిన మరో ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నట్టు తెలిపారు. నలుగురు నిందితులను సోమవారం మీడియా ముందు ప్రవేశపెట్టినట్లు నిందితులను కోర్టులో హాజరు పరిచి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. ఫిర్యాదు అందిన మూడు రోజుల్లోనే కేసును చేదించిన ఎస్సై తక్యుద్దీన్ పాటు హెడ్ కానిస్టేబుల్ రవికుమార్, ప్రదీప్ కుమార్, కానిస్టేబుళ్లు రవి నాయక్, నరసింహ, శివకుమార్, మీరా హుస్సేన్ లను సీఐ కొండలరావు అభినందించారు.

# వెహికల్ చెకింగ్ నిర్వహించిన పోచారం పోలీసులు



**పోచారం మే 5 (నమస్తే హైదరాబాద్)**
మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండలం, పోచారం మున్సిపల్ పరిధిలోని జోడిమెట్ల ఎక్స్ రోడ్ వద్ద ఎస్ హెచ్ ఓ రాజు ఆదేశానుసారం రొటీన్ వెహికల్ చెకింగ్ నిర్వహించిన పోచారం పోలీసులు. ఈ సందర్భంగా ఎస్సై కృష్ణయ్య మాట్లాడుతూ టూ వీలర్ నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ఫోర్ వీలర్ నడిపే వారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని, అన్నివేళలా బండి యొక్క పేపర్లు ఫోన్లో కానీ, ఫిజికల్ గా ఎప్పుడు తమ వద్ద పెట్టుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కంఠ మహేశ్వర స్వామి , రేణుక ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించిన చామల బ్రదర్స్ ..



**నమస్తే హైదరాబాద్ :** యాదగిరిగుట్ట మండల పరిధిలోని మల్లాపురం గ్రామంలో సోమవారం రోజున శ్రీ కంఠ మహేశ్వర స్వామి , శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి బోనాల పండుగ కి విచ్చేసిన ఆర్కిటిక్ ఓవర్సీస్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ ఎం.డి. చామల భాను చందర్ రెడ్డి , చామల ఫౌండేషన్ చైర్మన్ చామల ఉదయ్ చందర్ రెడ్డి స్వామి వారికి , అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు తీసుకున్నారు . అనంతరం అన్న ప్రసాదాలు స్వీకరించి అందరని చల్లగా చూడాలని మొక్కులు మొక్కుకున్నారు . ఈ కార్యక్రమంలో చామల సురేష్ రెడ్డి , మధు, కూరేళ్ల నరేష్ గౌడ్ , కర్రె ప్రవీణ్ , గౌడ సంఘం నాయకులు , గ్రామ ప్రజలు , భక్తులు తదితరులు పాల్గొన్నారు .యాదగిరిగుట్టయాదగిరిగుట్ట మండల పరిధిలోని మల్లాపురం గ్రామంలో సోమవారం రోజున శ్రీ కంఠ మహేశ్వర స్వామి , శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి బోనాల పండుగ కి విచ్చేసిన ఆర్కిటిక్ ఓవర్సీస్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ ఎం.డి. చామల భాను చందర్ రెడ్డి , చామల ఫౌండేషన్ చైర్మన్ చామల ఉదయ్ చందర్ రెడ్డి స్వామి వారికి , అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు తీసుకున్నారు . అనంతరం అన్న ప్రసాదాలు స్వీకరించి అందరని చల్లగా చూడాలని మొక్కులు మొక్కుకున్నారు . ఈ కార్యక్రమంలో చామల సురేష్ రెడ్డి , మధు, కూరేళ్ల నరేష్ గౌడ్ , కర్రె ప్రవీణ్ , గౌడ సంఘం నాయకులు , గ్రామ ప్రజలు , భక్తులు తదితరులు పాల్గొన్నారు .

# మోదీ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడుదాం- సిర్పంగి స్వామి

**నమస్తే హైదరాబాద్ :** దేశంలో ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న నరేంద్ర మోదీ, బిజెపి పాలనపై మే డే అమరవీరుల స్ఫూర్తితో పోరాడుదామని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి కార్మికులకు పిలుపునిచ్చారు. సోమవారం మండల పరిధిలోని సంగెం గ్రామంలో మే డే ను పురస్కరించుకొని సిపిఎం జెండావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ, భారత స్వాతంత్ర పోరాటానికి ముందు కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసిందని, అదేవిధంగా భారత రాజ్యాంగం ద్వారా దేశంలోని ప్రజలకు అనేక హక్కులు అవకాశాలు ఉన్నాయని వాటిని తొలగించేందుకు భారత రాజ్యాంగాన్ని సమూలంగా మార్చాలని కుట్రలను చేస్తుందని ఆయన విమర్శించారు. విపరీతంగా ధరలను పెంచుతూ కార్పొరేట్లకు లాభం వచ్చే విధంగా పేదలపై తీవ్రమైన బారాలు పడే విధంగా పరిపాలన కొనసాగిస్తుందని ఆరోపించారు. మరోవైపు ప్రజల్లో కులమత వైశమ్యాలను సృష్టిస్తూ ప్రజలను విభజించే ప్రయత్నాలు చేస్తుందన్నారు. ప్రజలు ఐక్యంగా ఉండి బిజెపి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై తిరగబడేందుకు పోరాటాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జండా ఆవిష్కరణ సిపిఎం సీనియర్ నాయకులు ఏనుగు సాయి రెడ్డి నిర్వహించగా సిపిఎం మండల కమిటీ సభ్యులు భీమనబోయిన జంగయ్య, నాయకులు గూడూరు బుచ్చిరెడ్డి, పన్నాల పాండు రెడ్డి, ఏనుగు ప్రభాకర్ రెడ్డి, చేగూరి నరసింహ,కేసాని మల్లేశం, సిఐటియు నాయకులు ఎల్లంకి బాలయ్య, సింగిరెడ్డి బాల్ రెడ్డి,పొట్ట మల్లయ్య, సుర్కంటి యాదిరెడ్డి, కీసరి ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మనం సృష్టించుకున్న కొన్ని వస్తువులే మనకు ముప్పుగా..!

**నమస్తే హైదరాబాద్ :** దేశంలో సాంకేతిక విప్లవం వెల్లువెత్తుతూ, ఆధునిక పరికరాల వినియోగం అంతకంతకూ పెరుగుతోంది. ఎలక్ట్రానిక్ యుగంలో పలు నూతన ఆవిష్కరణలు జరుగుతూనే ఉన్నాయి. ఎలక్ట్రానిక్ పరికరాల వాడకం పెరగడం వల్ల వాటి వ్యర్థాలూ టన్నుల కొద్దీ భూమిలో పేరుకుపోయి.. మనకే ముప్పు తెచ్చిపెడుతున్నాయి.. వీటి నుంచి వచ్చే ఉద్గారాలు పర్యా వరణాన్ని ఊహించని స్థాయిలో కలుషితం చేయడమే కాకుండా, ఆరోగ్య సమస్యలపైనా తీవ్ర ప్రభావం చూపిస్తున్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఏటా హెచ్ఎండీఏ పరిధిలో సుమారు 60 వేల మెట్రిక్ టన్నుల ఈ– వ్యర్థాలు ఉత్పన్నమవడం ఆందోళన కలిగిస్తుంది కాలానికి అనుగుణంగా కంప్యూటర్, లాప్ టాప్, ప్రింటర్, ఫాక్స్, సెల్ఫోన్, లాండ్ ఫోన్, ఛార్జర్, మైక్రోవేవ్, ఎలక్ట్రికల్ కుక్కర్, టీవీ, డివిడి, రిమోట్, స్టీరియో టేప్ రికార్డర్, ఎసిలు, వాషింగ్ మిషన్లు, ఫాన్, పాత మోటార్లు, కరెంట్ వైర్లు, వాటర్ హీటర్ వంటి ఎలక్ట్రానిక్ వస్తువుల వినియోగం నానాటికి పెరుగుతుంది..ప్రతి ఒక్కరూ ఎలక్ట్రానిక్ వస్తువులను వినియోగించనిదే ఒక్క క్షణం కూడా గడవని పరిస్థితి ఉంది..

## కూచిపుడి నృత్యంలో రాణిస్తున్న శ్యాన్విక



నమస్తే హైదరాబాద్ : కూచిపుడి నృత్యం లో అత్యంత ప్రతిభాపాటవాలు ప్రదర్శించిన కుమారి శ్యాన్విక అందరి దృష్టిని ఆకర్షించి అభినందనలు అందుకుంది. పిర్జాదిగూడ కార్పొరేషన్ మేడిపల్లికి చెందిన కుమారి శ్యాన్విక యాదాద్రి జిల్లా భువనగిరి లోని స్వర్ణగిరి ఆలయం ఆవరణలో నిర్వహించిన కూచిపుడి నృత్యంలో పాల్గొని అత్యంత ప్రతిభాపాటవాలు ప్రదర్శించింది చిన్న వయసులోనే అద్భుతంగా నృత్యం చేసి అందరి దృష్టి ఆకర్షించింది. తక్కువ సమయంలో కూచిపుడి నృత్యంపై పట్టు సాధించటం గర్వించదగిన విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు, భక్తులు పాల్గొన్నారు.

## బిటుమిన్ రోడ్‌కు శంకుస్థాపన..



నమస్తే హైదరాబాద్ :
పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ గారు, ధర్మారం మండల కేంద్రంలోని తెనుగువాడ నుండి ఎండపల్లి బైపాస్ రోడ్ వరకు 3.20 కోట్ల నిధులతో నిర్మించబోయే బిటుమిన్ రోడ్‌కు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయతీ రాజ్ మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) హాజరయ్యారు.ప్రముఖుల సాన్నిధ్యంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు కూడా పాల్గొన్నారు.ఈ రోడ్డు నిర్మాణం వల్ల ధర్మారం ప్రాంత వాసులకు రవాణా సౌకర్యాలు మెరుగుపడి, అభివృద్ధికి దోహదపడుతుందని ఎంపీ వంశీకృష్ణ అన్నారు. గ్రామీణ ప్రాంతాల రోడ్ల అభివృద్ధి కోసం కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో మరిన్ని ప్రాజెక్టులు తీసుకురావాలని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రాంత ప్రజల పలు సంవత్సరాల నుంచి ఉన్న రోడ్డు సమస్యకు ఇది శాశ్వత పరిష్కారమని తెలిపారు.బిటి రోడ్డుతో వాణిజ్యం, విద్య, వైద్యం వంటి అవసరాలకు త్వరితగతిన చేరుకోగలమని అన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.రహదారి నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఎంపీ కోరారు.

## అడ్వాన్స్ టెక్నాలజీతోనే అభివృద్ధి

అడ్వాన్స్ టెక్నాల జీతోనే విద్యార్థులు అభివృద్దిపథంలో ముందుంటారని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ)ని కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి సందర్శించారు. సెంటర్లోని పరికరాలను పరిశీలించారు. అనంతరం ఆయన నిర్వాహకులతో టెక్నాలజీ శిక్షణ ఉపకరణాల అందుబాటు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల అభ్యున్నతికి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించేందుకు ముందుంటానని పేర్కొన్నారు. ఈ సెంటర్లో ఉన్నటువంటి టెక్నాలజీని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ప్రధానంగా గ్రామీణ యువతకు ఆధునిక శిక్షణ అందించడంలో ఈ సెంటర్ కీలక పాత్ర పోషించే అవకాశాలు ఉన్నాయన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారం తో మరింత అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా శిక్షణ మార్గదర్శకాలు రూపుదిద్దుతు న్నాయని, ఆ దిశగా కూడా విద్యార్థులు ముందుకు సాగాలని తెలిపారు. భారతదేశం కూడా ప్రపంచ దేశాలతో సాంకేతిక రంగంలో పోటీ పడుతుందని పేర్కొన్నారు. అనంతరం ఆయన విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించి టెక్నాలజీ గురించి అడిగి తెలుసుకున్నారు. మొదటిసారి సందర్శించిన ఎంపీకీ కలెక్టర్ పూల మొక్క ఇచ్చి స్వాగతం పలికారు. ఫఏటీసీ సెంటర్లో ఎంపీ వంశీకృష్ణ సోమవారం మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటా లని పేర్కొన్నారు. సెంటర్ నిర్వాహకులు పాల్గొన్నారు.

# కనుమరుగు దగ్గరలో రంగప్ప చెరువు...

- రంగప్పచెరువులో అక్రమ లేఔట్లు చేసి ప్లాట్లు విక్రయించిన రియల్ ఎస్టేట్ వ్యాపారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి...
- రాజకీయ పలుకుబడితో బిఆర్ఎస్ పార్టీలో భూభకాసురునిగా రియల్ ఎస్టేట్ వ్యాపారి. తక్షణమే జిల్లా కలెక్టర్ విచారణ జరిపించాలి.
- (ఎన్పిఆర్డి జనగామ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పాముకుంట్ల చందు, బిట్ల గణేష్ లు డిమాండ్.)



నమస్తే హైదరాబాద్ :
జనగామ పట్టణంలోని రంగప్పచెరువు బఫర్ జోన్, ఎఫ్.టి.ఎల్ లోకి రాజకీయపలుకుబడి, అధికారుల అండదండలతో చొరబడి అక్రమ లేవుట్లతో వెంచర్లు చేసి అమాయకమైన ప్రజలకు ప్లాట్లను విక్రయించి రంగప్పచెరువును కనుమరుగయ్యే పరిస్థితి తీసుకొస్తున్న బిఆర్ఎస్ పార్టీ నాయకుడు రియల్ ఎస్టేట్ వ్యాపారిపై జిల్లా కలెక్టర్ విచారణ జరిపించి రంగప్పచెరువు భూములకు ఎఫ్.టి.ఎల్, బఫర్ జోన్లో హద్దులు ఏర్పాటు చేసి చెరువు భూములను పరిరక్షించాలని, చెరువులో వెలిసిన అక్రమ నిర్మాణాలను, పాట్లను, వెంచర్ల కనీలను (రాళ్ళను) తొలగించి రంగప్పచెరువుకు పూర్వవైభవం తీసుకురావాలని ఎన్పిఆర్డి జనగామ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పాముకుంట్ల చందు, బిట్ల గణేష్ లు డిమాండ్ చేశారు.

దివి: 05-05-2025 సోమవారం రోజున ఎన్పిఆర్డి జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రంగప్పచెరువు శిఖం%శ్రీ% భూములను, కుంట భూములను పరిరక్షించాలని జనగామ జిల్లా కలెక్టర్ ఎండి. రిజ్వాన పాషా గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం ఎన్పిఆర్డి జనగామ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పాముకుంట్ల చందు, బిట్ల గణేష్ లు మాట్లాడుతూ జనగామ పట్టణ కేంద్రంలో జిల్లాకోర్టు ఎదురుగా బృందావనం కాలనీ, గోకుల్ నగర్, వికాస్ నగర్, శామిరపేట, బాణాపురం ప్రాంతాలకు ఆనుకొని జనగామ నడిబొడ్డున రంగప్పచెరువు 32 ఎకరాలలో విస్తరించి ఉందన్నారు. గతంలో వ్యవసాయానికి సాగునీరు, పట్టణ ప్రజలకు త్రాగునీరు అందించడంతోపాటు పండుగలు, పబ్బాలకు జనగామ పట్టణానికే తలమాణికంగా ఉండేదని తెలిపారు. 1990కి ముందు బతుకమ్మ, దసరా, దీపావళి పండుగల సందర్భంగా మహిళలు, పిల్లలు మరియు పట్టణ పురప్రజలందరూ రంగప్పచెరువు ప్రాంతానికి చేరి ఒకే దగ్గర సంతోషంతో బతుకమ్మ ఆట, పాటలతో ఎంతో సందడి చేసేవారన్నారు. జనగామలోని రంగప్పచెరువు, బతుకమ్మకుంట, చిటకోడూరు డ్యామ్ లను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేసి మినిట్యాంక్ బండ్ నిర్మాణం, బోటింగ్ ఏర్పాటు చేసి పట్టణ ప్రజలకు ఆహ్లాదకర వాతావరణం ఉండేలా చర్యలు తీసుకుంటే జనగామ మున్సిపాలిటీకి ఆదాయంతోపాటు నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కూడా కల్పించవచ్చని తెలిపారు. గత ప్రభుత్వం హయాంలో పాలకుల, అధికారుల అండదండలతో బిఆర్ఎస్ పార్టీ నాయకుడు రియల్ ఎస్టేట్ వ్యాపారి భూభకాసురునిగా అవతారమెత్తి రంగప్పచెరువు బఫర్ జోన్, ఎఫ్.టి.ఎల్ లోకి చొరబడి అక్రమ లేఔట్లతో వెంచర్లు చేసి వారి లాబాపిక్ష కోసం అమాయక ప్రజలకు ప్లాట్లను విక్రయించి సొమ్ము చేసుకొని రంగప్పచెరువును కనుమరుగయ్యే పరిస్థితి తీసుకొస్తున్నా జిల్లా అధికారులు చోద్యం చూస్తున్నారని విమర్శించారు. ప్రస్తుతం రంగప్పచెరువును తిలకిస్తే అక్రమ నిర్మాణాలు, అక్రమ లేవుట్లతో కుదించబడి చిన్నకుంటగా మారిందన్నారు. భవిష్యత్లో రంగప్పచెరువు కనిపించకపోవచ్చు..? రంగప్పచెరువు ఉండేదని చెప్పుకునే పరిస్థితి వస్తుందని విమర్శించారు. జనగామకు హైడ్రా వస్తే రంగప్పచెరువు ఎఫ్.టి.ఎల్, బఫర్ జోన్లో ప్లాట్లు కొన్న వారి పరిస్థితి ఏంటో ప్రజలు అర్థం చేసుకోవాలని తెలిపారు. జనగామ పట్టణ కేంద్రంలో ఖాళీ స్థలాలు కనిపిస్తే చాలు అమాయక ప్రజల స్టలాలను అక్రమ రిజిస్ట్రేషన్లు చేసుకొని యదేచ్చగా కబ్జాలు చేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ఇరిగేషన్, రెవిన్యూ అధికారులకు ఆదేశాలు జారిచేసి పట్టణంలోని రంగప్పచెరువు, గార్లకుంట, బండకుంట, కోత్తకుంట, బతుకమ్మకుంట, ధర్మోనికుంట మరియు జిల్లా వ్యాప్తంగా అన్ని చెరువు శిఖం భూములను, కుంట భూముల మొత్తం విస్తీర్ణం సర్వే చేయించి వాటి ఎఫ్.టి.ఎల్, బఫర్ జోన్లలో హద్దులు ఏర్పాటు చేసి అట్టి భూములను రక్షించాలని కోరారు. రంగప్పచెరువు బఫర్ జోన్, ఎఫ్.టి.ఎల్ భూముల్లో అక్రమ లేవుట్లతో వెంచర్లు చేసి ప్లాట్లను విక్రయించిన రియల్ ఎస్టేట్ వ్యాపారిపై చర్యలు తీసుకొని అక్రమ లేఔట్ వెంచర్ల హద్దులను తొలగించాలని అన్నారు. తక్షణమే రంగప్పచెరువు అక్రమ లేఔట్లపై విచారణ చేపట్టి అక్రమ లేఔట్లలో ప్లాట్లు చేసి అమ్మిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే ఎన్పిఆర్డి జనగామ జిల్లా కమిటీ పక్షాన పోరాటం చేస్తామని హెచ్చరించారు. రంగప్పచెరువు భూములకు సంబంధించిన పూర్తి సమాచారన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవడంతోపాటు, రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం హైకోర్టులో పిల్ వేస్తామని తెలిపారు.

# అడుగడుగున జననీరాజనం - సబితమ్మ జన్మదినోత్సవ వేడుకలకు అశేష ప్రజాభారం



నమస్తే హైదరాబాద్ : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, లిబిమహేశ్వరం ఎమ్మెల్యే 3మరియు మాజీ మంత్రివర్యులు శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి గారిబిలి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మహేశ్వరం నియోజకవర్గం అంతటా పండుగ వాతావరణం నెలకొంది. జనహృదయనేతగా గుర్తింపు పొందిన సబితమ్మకు అడుగడుగున అభిమానుల నుంచి ఉత్సాహభరిత స్వాగతం లభించింది.

మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోనిఎగ్ జిల్లెలగూడలోని మచ్చ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పేద వేద పండితుల ఆశీర్వాదాలు అందుకున్నారు. అనంతరం భారీ బైక్ ర్యాలీతో సబితమ్మ గారు సామ యాది రెడ్డి గార్డెన్‌కు బయలుదేరగా, మార్గమంతా అభిమానులు పూల వర్షాలతో జననీరాజనం పలికారు. రంగారెడ్డి జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చిన వేలాది మంది అభిమానులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. కార్యక్రమం అశేష ప్రజాసాన్నిధ్యంతో కొనసాగింది.

ఈ సందర్భంగా మాట్లాడిన సబితా ఇంద్రారెడ్డి గారు, "నా జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రజలు మాసంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమాలు, గుళ్లలో ప్రత్యేక పూజలు, సామాజిక మాధ్యమాల ద్వారా తెలియజేసిన శుభాకాంక్షలు%ఖశ్రీశ్రీ% ఇవన్నీ నాకు చిరస్మరణీయంగా నిలిచిపోతాయి. నా జీవితాంతం మీరు చూపిన ప్రేమకు రుణపడి ఉంటాను," అంటూ ఉద్వేగభరితంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో పట్లోళ్ల యువకిశోరం కార్తీక్ రెడ్డి, కౌశిక్ రెడ్డి, కళ్యాణ్ రెడ్డి మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. తరలివచ్చిన జనం కోసం విస్తృతంగా ఏర్పాట్లు చేసి, వారికి ఆతిథ్యం అందించడంలో నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధ వహించారు.

# చెన్నకేశవ స్వామి జాతర ఆహ్వాన పత్రిక అందజేత



**నమస్తే హైదరాబాద్ :** ఈనెల 11, 12 తేదీలలో మండల పరిధిలోని అరూరు గ్రామంలో అత్యంత వైభవంగా నిర్వహించనున్న శ్రీ చెన్నకేశవ స్వామి జాతర కు స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిని ఆహ్వానిస్తూ సోమవారం అరూరు గ్రామ నాయకులు ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చిట్టేడి జనార్దన్ రెడ్డి, వేదాంతం రాజసింహచార్యులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బండారు నరసింహారెడ్డి, మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు చిలకమర్రి కనకా చారి, అరూరు సింగిల్ విండో డైరెక్టర్ ఆవుల స్వామి, శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం పాలకమండలి ధర్మకర్త బండి రవికుమార్, నాయకులు కళ్లెం బాల శంకర్, పోలేపాక చెమ్మయ్య, పొలపాక చంద్రయ్య, పిట్టల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మే 9, 10 కేరళ రాష్ట్రంలో జరుగుచున్న మహిళా కూలీల జాతీయ సదస్సును జయప్రదం చేయండి

## – మహిళా కూలీల రాష్ట్ర కన్వీనర్ బొప్పని పద్మ పిలుపు

**నమస్తే హైదరాబాద్ :**
మే 9, 10 తేదీలలో కేరళ రాష్ట్రంలోని మల్లాపురం పట్టణంలో జరుగుతున్న మహిళ వ్యవసాయ కూలీల జాతీయ సదస్సులో మహిళా కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని మహిళా కూలీల రాష్ట్ర కన్వీనర్ బొప్పని పద్మ పిలుపునిచ్చారు.

సోమవారం భువనగిరి మండల పరిధిలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మహిళా కూలీల సమస్యలను అధ్యయనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి పద్మ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు పూర్తయిన నేటికీ మహిళలు అన్ని రంగాలలో వివక్షత గురవుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. మహిళలకు ఎన్ని చట్టాలు ఉన్నా రోజురోజుకు మహిళల పైన దాడులు, దౌర్జన్యాలు హత్యలు, అత్యాచారాలు కొనసాగుతూనే ఉన్నాయని అన్నారు. మగవారితో సమానంగా పనిచేస్తున్న వేతనం కాడ మాత్రం వివక్షత చూపుతున్నారని మహిళలకు ఒకరకంగా, పురుషుల ఒకరకంగా వేతనాలు చెల్లిస్తున్నారని అన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేసినారు. మహిళలు వ్యవసాయ రంగంలో పనిచేస్తున్నప్పుడు అనేక రకాలైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని శ్రమకు తగ్గ వేతనాలు లేకపోవడం, మందులు



పిచికారి చేసిన చెలల్లో పనిచేయడం వల్ల అనేక రకాలైన వ్యాధులకు గురవుతున్నారని, సరైన వేతనాలు లేక సరైన హారము తినక అనేక జబ్బుల పాలవుతున్నారని అన్నారు. ఇప్పటికైనా పాలకులు కనీస వేతనాలు చట్టాన్ని అమలు చేయాలని, సమాన పనికి సమాన వేతనాలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రత్యేకమైన వైద్యము మహిళలకు అందించాలని, రక్షణ చట్టం తేవాలని కోరుతూ కేరళ రాష్ట్రంలో నిర్వహిస్తున్న మహిళా కూలీల జాతీయ సదస్సులో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పద్మ పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి కూకుట్ల చొక్కాకుమారి, జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య, గ్రామంలోని వ్యవసాయ కూలీలు అంతరి సత్తమ్మ, మాధవి, సువర్ణ, స్వాతి, కవిత, బొమ్మ కంటి బాలమణి, కొండ పోచమ్మ, అందె అఖిల తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేయాలి

**-మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి!**
**-ఆపరేషన్ కగార్ రాజ్యాంగ విరుద్ధం!**
**-కర్రెగుట్టల నుండి బలగాలను వెనక్కి రప్పించాలి!**
**-ఆదివాసీల ప్రాణాల హణనాన్ని కాపాడాలి!**
**-కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు సరికాదు!**
**-ప్రజా సంఘాల నాయకులు మాదాసి సురేష్,తెలంగాణ కొమురయ్య!**




**నమస్తే హైదరాబాద్ :** మావోయిస్టులపై అమలు చేస్తున్న ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని ప్రజా సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్, తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర కార్యదర్శి తెలంగాణ కొమురయ్యలు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం బీసీ రాజ్యాధికార సమితి నాయకుడు మిరియాల కుమార్ ఆధ్వర్యంలో ఆత్మకూర్ తహసీల్దార్ జగన్మోహన్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత కొంతకాలంగా ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ విరుద్ధంగా,ప్రజాస్వామ్య వ్యతిరేకంగా అమాయకపు గిరిజనులను చంపుతున్నారని ఆరోపించారు. మావోయిస్టులతో చర్చలు జరిపేది లేదని మాట్లాడుతున్న బండి సంజయ్ వ్యాఖ్యలు హాస్యస్పదంగా ఉన్నాయని ప్రజాస్వామ్యంలో చర్చల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. మావోయిస్టులు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలతో శాంతి చర్చలకు సిద్ధమని ప్రకటించారని కర్రెగుట్టల నుండి పోలీసు బలగాలను వెనక్కి రప్పించి శాంతి చర్చలు జరపాలని ఆదివాసీ ప్రాణాల హననాన్ని కాపాడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు మిర్యాల కుమార్, పులిచేరు పైడి,అమ్ముల అశోక్ యాదవ్,చెన్నబోయిన పవన్ యాదవ్,గడ్డం స్వామి, గుండెబోయిన మొగిలి,వెల్దండి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# సాంస్కృతిక సారథి వెన్నెలను కలిసిన సామాజిక కార్యకర్త సుధీర్....



**నమస్తే హైదరాబాద్ :**
తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్పర్సన్ డాక్టర్ వెన్నెల గద్దర్ను ఆలేరు కు చెందిన సామాజిక సేవ కార్యకర్త గంగాధరి సుధీర్ కుమార్ సోమవారం నాడు హైదరాబాదులోని ఆమె కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు జ్ఞాపికను అందజేశారు. తెలంగాణ రాష్ట్రంలో కలలకు నిలయమైన ఆలేరు నియోజకవర్గ కళాకారులకు, గాయకులకు, రచయితలకు ప్రభుత్వపరంగా తగిన అవకాశాలను కల్పించాలని ఈ సందర్భంగా కోరారు. సానుకూలంగా స్పందించిన ఆమె అవకాశం వచ్చినప్పుడు తప్పకుండా కల్పిస్తామని హామీ ఇచ్చారు....


# గోలనుకొండ గ్రామంలో మజ్జిగ ప్యాకెట్లను పంపిణి చేసిన పీఏసీఎస్ చైర్మన్ మొగులగాని మల్లేశ గౌడ్



**నమస్తే హైదరాబాద్ :**
ఆలేరు మండలంలోని గోలనుకొండ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద పనిచేస్తున్న కూలీలు, రైతులకు వేసవిని పురస్కరించుకోని పీఏసీఎస్ చైర్మన్ మొగులగాని మల్లేశ్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం మజ్జిగ ప్యాకెట్లను పంపిణి చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో పీఏసీఎస్ సీఈవో వెంకట్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# రైతులందరికీ ఫార్మర్ గుర్తింపు కార్డు

## గజ్వేల్ ఏ డి ఏ బాబు నాయక్



**నమస్తే హైదరాబాద్ :** వ్యవసాయ రంగాన్ని ఆధునీకరణ కోసం కేంద్ర ప్రభుత్వం రైతులకు 11 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య ( యూనిక్ ఐడి )ఆధార్ కార్డు తరహాలో రైతులకు అందిస్తున్నట్లు గజ్వేల్ సహాయ వ్యవసాయ సంచాలకులు బాబు నాయక్ వెల్లడించారు.గజ్వేల్ పట్టణంలో సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయ భూమి కలిగిన రైతులు పీఎం కిసాన్ సమ్మాన్ నిధి వివిధ పథకాలు రాయితీలు పొందాలంటే ఈ 11 అంకెల విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని సూచించారు . మే 5 నుండి గ్రామాల వారీగా వ్యవసాయ విస్తరణ అధికారులచే గ్రామాల్లో నమోదు ప్రక్రియ చేపడుతున్నట్లు తెలిపారు. భూమి ఉన్న ప్రతి రైతు తనకు ఉన్న భూములకు సంబంధించిన వివరములతో కూడిన సమాచారంతో ఈ ఫార్మర్ ఐడి నమోదు చేయించుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా రుణమాఫీ తదితర రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు ఫార్మర్ ఐడి కి ఎలాంటి సంబంధం లేదని రైతు విశిష్ట సంఖ్య ఫార్మాట్ ఐడి పొందుటకు రైతు యొక్క ఆధార్ పాస్ పుస్తకం ఆధార్ లింకు కలిగిన మొబైల్ నెంబర్ తీసుకొని వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించాలని లేదా సమీప మీసేవ కేంద్రాల్లో ఫార్మర్ ఐడి కి నమోదు చేసుకోవాలని ఆయన కోరారు.

# మానవత్వమే మనిషి మతం.. హింసతో సాధించేది శూన్యం మాగులూరి భానుప్రకాష్ :




**నమస్తే హైదరాబాద్ :**
ఇటీవల జరిగిన పహల్గామ్ దుశ్చర్యలో మృతులకు సంతాపంగా.. అమెరికా రాజధాని వాషింగ్టన్ సిటీ, భారత దేశ రాయబార కార్యాలయంలో వందలాది మంది భారతీయప్రవాసులు మౌనం పాటించి, కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. జరిగింది కాలం సాక్షిగా అమానుషం. చొరబాటుతో అమాయకులు, సందర్శకుల ప్రాణాలను హరించటం ఏ మాత్రం క్షమార్హం కాదు. ఏ మతమైనా సోదర భావంతో మెలుగుతూ, సమాజం పట్ల సానుకూల, సహకార భావనతోనే మెలగమని చెప్తుంది. దాన్ని వక్రీకరించి తమ కుటిల స్వార్థ ప్రయోజనం, ఆధిపత్యం కోసం దాడులు చేస్తూ, అమాయకులైన ప్రజలను చంపటం ఎవరు చేసినా ముమ్మాటికీ హేయమైన చర్య. మతం, దేశం, పార్టీలకతీతంగా ప్రజలు ఉగ్రవాదాన్ని ఖండిస్తున్నారు. ప్రభుత్వాలు ఈ ఘటనకు భాద్యత వహించి భద్రతా ప్రమాణాలను పునః పరిశీలించాలి. రేపు అదే పరిస్థితి, మన కుటుంబానికి రావొచ్చు. జరిగింది మాత్రం దారుణం. ఏ దేశమైనా ఆధిపత్యం కోసం హింసతో సాధించేది శూన్యం.. మృతుల ఆత్మకు శాంతి, వారి కుటుంబాలకు సానుభూతి తెలియజేసుకుంటున్నాం.. జై హింద్..




**నమస్తే హైదరాబాద్ :** ప్రకాశం జిల్లా కంభం మండలం న్యూస్ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు ఈ రోజు (05.05.2025) కంభం జోన్ ఆధ్వర్యంలో కంభం మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం జరిపి కంభం డిప్యూటీ తహసీల్దార్ కిరణ్ కు వినతి పత్రం అందజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కె.మల్లికార్జునరావు,జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ భాస్కర్ నాయుడు,సీనియర్ నాయకులు వగడాల పాండు,%వాఖ%.కలాం,మునగాల మురళీ,శ్రీనివాస రెడ్డి, కంభం గౌరవ అధ్యక్షులు డి.లక్ష్మణరావు,ప్రధాన కార్యదర్శి అంకిరెడ్డి, బి.పేట అధ్యక్షులు హరిబాబుల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి %చీఎ%. ప్రసాద్, ఉపాధ్యక్షులు %చీజ% వెంకటేశ్వర్లు, నజీర్,పాలబత్తిని రమణయ్య, ఆర్థవీడు మండల ప్రధాన కార్యదర్శి నాగేశ్వర్ రావు మరియు కంభం, బి.పేట, అర్థవీడు,మండల %ూూఖీ% కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు....

# సమ్మర్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి



**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ఆదేశానుసారం పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచుటకు మే నెల 07-05-2025 నుండి 15 రోజులు పాటు ప్రతి మండలంలో 2 క్యాంపులు నిర్మించుకోవడానికి అనుమతి మంజూరు చేయడమైనది. చిలుకూరు మండలంలో, జెడ్ పి హెచ్ ఎస్ రామాపురం మరియు జడ్పీహెచ్ఎస్ బేతవోలు లో ఈ కాంపులో 6 వ తరగతి నుండి 9వ తరగతి విద్యార్థులు తమ పేర్లను 06-05-2025న సాయంత్రం లోగా సంబంధించిన హెచ్ఎం కి ఇవ్వవలసిందిగా కోరనైనది. ఈ క్యాంపు ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు నిర్వహించబడును. ఈ క్యాంపులో డ్రాయింగ్, ఆటలు, డ్యాన్స్( నృత్యాలు) లలో ప్రత్యేక శిక్షణ ఇవ్వబడును. విద్యార్థులకు అల్పాహారం పంపిణీ చేయబడును. యం. గురవయ్య, చిలుకూరు మండలం విద్యాధికారి.

# పది జిల్లా టాపర్ తాళ్లూరి రేఖశ్రీకు ఆస్క్ ఆధ్వర్యంలో ఘన సన్మానం





**నమస్తే హైదరాబాద్ :** అంబేద్కర్ ఆశయ సాధన కేంద్రం (ఏఏఎస్ కే)కోదాడ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెస్ కళాశాల లో నిర్వహించే ఉచిత పాలిటెక్నిక్, టీఎస్ఆర్ జెసి ఎంట్రెన్స్ శిక్షణ కేంద్రంలో ఇటీవల పదవ తరగతి ఫలితాలలో జిల్లా టాపర్ గా నిలిచిన జడ్ పి.హెచ్.ఎస్ కోదాడ కు చెందిన విద్యార్థిని తాళ్లూరి రేఖశ్రీ ను 571 మార్కులు సాధించినందుకు గాను ఆస్క్ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది.ఏఏఎస్ కే అధ్యక్షురాలు
బల్గూరి స్నేహ దుర్గయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ప్రజా చైతన్య వేదిక కన్వీనర్ ఎమ్మెస్ కళాశాల చైర్మన్ పందిరి నాగిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ, వినయం కలిగి ఉండి తల్లిదండ్రుల కష్టాన్ని చూస్తూ మీరు కూడా కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆ లక్ష్యాన్ని చేరుకోవాలని అన్నారు. అదేవిధంగా మీరు ఉన్నత స్థానాలకు చేరుకొని ఈ సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలని అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. అదేవిధంగా రేఖశ్రీ మంచి ఉన్నత లక్ష్యాన్ని ఏర్పరచుకొని దాన్ని సాధించేందుకు కృషి చేయాలని అభినందించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఆస్క్ ప్రధాన కార్యదర్శి మాతంగి ప్రభాకర్ రావు, కళాశాల సీఈవో షేకు శ్రీనివాస రావు, జేఎల్ గురుకుల ఆడెపు వెంకటేశ్వర్లు, కోర్స్ డైరెక్టర్ యలమర్తి శౌరి, కోర్స్ కో- ఆర్డినేటర్ గంధం బుచ్చరావు, నందిపాటి సైదులు, చెరుకుపల్లి కిరణ్,జానకి రాములు, మీసాల రవి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# దత్తక్షేత్రంలో రామ మందిరము ప్రారంభోత్సవం





**నమస్తే హైదరాబాద్ :**
వేటపాలెం మండలము కొత్తపాలెం రోడ్ లో గల దత్త క్షేత్రం నందు నూతనముగా ఏర్పాటు చేసుకున్న శ్రీరామ మందిరమును ఎన్నారై కిరణ్ కోడూరి ప్రారంభోత్సవము చేయడం జరిగినది. ఈ సందర్భంగా దత్త క్షేత్రము ఇంతగా అభివృద్ధి చెంది , భక్తులు నిరంతరము విచ్చేసి శ్రీ దత్తాత్రేయ స్వామికృపా కటాక్షములు అందుకోవటం,అందులో నేను కూడా ఒక భక్తులుగా ఉండటము చాలా సంతోషంగా ఉన్నది . ఈ క్షేత్రంలో జరుగుతున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలలో ప్రస్తుతం అందజేస్తున్నటువంటి సహకారంతోపాటు ,రాబోయే కాలంలో కూడా శ్రీ దత్తాత్రేయ స్వామి వారి యొక్క కార్యక్రమాలలో భాగస్వామ్యం అవుతానని అంటూ ఈ రోజున ఇంత అద్భుతమైనటువంటి విల్లు సంధిస్తున్నటువంటి శ్రీరాముల వారి మందిరం ప్రారంభోత్సవం చేయుట నాకు చాలా సంతోషంగా ఉందన్నారు. కన్వీనర్ ప్రమీల దేవి మాట్లాడుతూ కిరణ్ కోడూరి వేటపాలెంలో వేంచేసి ఉన్న దత్తాత్రేయ స్వామి వారి యొక్క కార్యక్రమాల్లో పాల్గొనడం సంతోషము గా ఉన్నది అని అన్నారు. ఆలయ అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు మాట్లాడుతూ రామ మందిర ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన కిరణ్ కోడూరి క్షేత్రం నందు నిర్మించ తలపెట్టిన రాధాకృష్ణ మందిరమునకు పూర్తి నిర్మాణ బాధ్యత స్వీకరించడం ఆనంద దాయకంగా ఉంది అని అన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి శివప్రసాద్ ,సహాయ కార్యదర్శి మురళీకృష్ణ, కోశాధికారి రంగనాయకులు, కోడూరి రామకృష్ణ, సత్య నారాయణ, పూర్ణచంద్రరావు, మురళీకృష్ణ, ప్రసాదరావు, హైమావతి, భువనేశ్వరి, ,శైలజ, అనంతలక్ష్మి ,రాజేశ్వరి, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి రెవెన్యూ సదస్సులను పారదర్శకంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్





**నమస్తే హైదరాబాద్ :**
భూభారతి రెవెన్యూ సదస్సులను పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ అధికారులకు సూచించారు. భూభారతి చట్టం అమలు కోసం సూర్యాపేట జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన గరిడేపల్లి మండలంలోని రాయినిగూడెం, తాళ్ల మల్కాపురం రెవిన్యూ గ్రామాల్లో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలు పరిష్కరించేందుకే ప్రభుత్వం భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.భూభారతి చట్టం పైలట్ ప్రాజెక్టుగా గరిడేపల్లి మండలంను ఎంచుకోవడం జరిగిందని,
గరిడేపల్లి లో ఏప్రిల్ 17 న భూభారతి చట్టం అమలు, భూ సమస్యలపై రైతులకు అవగాహన కల్పించామని, భూ సమస్యలు ఏమైనా ఉంటే దరఖాస్తు పెట్టుకోవాలని, ఆర్డిఓ ఆధ్వర్యంలో వాటిని పరిష్కరించడము జరుగుతుందన్నారు.ధరణి చట్టం ఉన్నప్పుడు ఏదైనా సమస్య పరిష్కారం కావాలంటే సివిల్ కోర్టుకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదని, కానీ భూభారతి చట్టంలో ఆర్డిఓ ఆధ్వర్యంలో అంతకుమించి కలెక్టర్ ద్వారా సమస్యకు పరిష్కారం జరుగుతుందన్నారు. కొన్ని సమస్యలైతే తహసిల్దార్ ఆధ్వర్యంలో కూడా జరుగుతాయని తెలిపారు. సాదా బైనామాలు ఆర్టీవో ఆధ్వర్యంలో పరిష్కారం అవుతాయని తెలిపారు. రైతులు అడిగిన పలు సందేశాలను కలెక్టర్ నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో డి ఏ ఓ ఎన్ రాజేందర్ రెడ్డి తహసిల్దార్ బండ కవితా రెడ్డి, డిప్యూటీ తాసిల్దార్ స్రవంతి,తబ్రేజ్, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు ప్రవీణ్, రాంబాబు అధికారులు ప్రజాప్రతినిధులు రైతులు తదితరులు పాల్గొన్నారు

# నూతన వస్త్ర బహూకరణ కార్యక్రమంలో పాల్గొన్న గజ్జల




**నమస్తే హైదరాబాద్ :** పల్నాడు జిల్లా రాజుపాలెం మండలం గణపవరం గ్రామానికి చెందిన బోదాటి చెన్నయ్య మేరీల కుమార్తె శ్రీలక్ష్మి నూతన వస్త్ర బహుకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు సత్తనపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ్ రెడ్డి ఈ సందర్భంగా ఆ చిన్నారికి తన ఆశీర్వాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఏపూరి శ్రీనివాసరావు, ఎంపీపీ రాజేశ్వరి, చంద్రమౌళి, రాజుపాలెం అభివృద్ధి కమిటీ చైర్మన్ మర్రి సుబ్బారెడ్డి ,ఎస్సీ సెల్ అధ్యక్షులు బోదాటి సీతారాములు, సర్పంచ్ బోలమాల నాగేశ్వరరావు, ఎంపీటీసీ నందనం, మాజీ ఎంపీటీసీ వంగూరు రమేష్, మాజీ సర్పంచ్ బుల్లిబాబు, మంచు రవి, కంభంపాటి అబ్రహం, తదితరులు పాల్గొన్నారు

# చీరాల పురపాలక సంఘం పరిధిలోని మురుగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలి-డాక్టర్ పాలేటి రామారావు



నమస్తే హైదరాబాద్ :
మార్కాపురం పట్టణంలోని నెహ్రూ బజార్ వెంకట రమణ స్టూడియో వద్ద ఆటోల కారణంగా ట్రాఫిక్ జామ్.... ఈ బజార్ నందు హాస్పిటల్ కి వచ్చేరోగులకు ఇబ్బంది కారణంగా గతం లో పోలీస్ వారు ఆటోలు రాకుండా చర్యలు తీసుకునారు.... అని అందరూ సంతోషంగా ఉన్నారు.. కానీ మరలా ట్రాఫిక్ జామ్ అవుతుందని ఈ విషయం గురించి పోలీస్ శాఖ వారు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు...

## వేటపాలెం మండలం కొత్తపేట లో కారు బీభత్సం అదుపుతప్పి ప్రహరీ గోడను ఢీకొన్న ఘటన



నమస్తే హైదరాబాద్ : బాపట్ల జిల్లా, వేటపాలెం మండలం కొత్తపేటలో మద్యం మత్తులో యువకులు కారు నడిపి ప్రమాదానికి కారణమయ్యారు. వేటపాలెం మండలం కొత్తపేట మూడు రోడ్ల సెంటర్లో ఆదివారం అర్థరాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. టీఎస్ 04ఈడి 5336 నంబర్ గల కారులో ప్రయాణిస్తున్న గుర్తుతెలియని యువకులు అదుపుతప్పిన కారు ద్వారా ఓ లాయర్ ఇంటి ప్రహరీ గోడను ఢీకొట్టారు. అంతటితో ఆగకుండా, మరో ఇంటి గోడను కూడా ఢీకొట్టి అక్కడే కారు విడిచిపెట్టి పరారయ్యారు. ఈ సంఘటనతో స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. వెంటనే వారు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు

## ఆ హక్కు ఏపీ ప్రభుత్వానికి ఉంది

నమస్తే హైదరాబాద్ : మద్యం కుంభకోణం కేసులో ముగ్గురు కీలక నిందితులకు సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు సర్వోన్నత న్యాయస్థానం నిరాకరించింది. స్వేచ్ఛగా నడుచుకునే హక్కు రాష్ట్ర ప్రభుత్వానికి ఉంటుందని వ్యాఖ్యానించింది. ఏపీ మద్యం కేసులో తమకు ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్ కార్యదర్శి ధనుంజయ్ రెడ్డి, ఓఎస్టీ కృష్ణమోహన్ రెడ్డి, భారతీ సిమెంట్స్ డైరెక్టర్ బాలాజీ గోవిందప్ప హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ఈ నెల 2వ తేదీన హైకోర్టులో విచారణ జరిగింది. ఈ కేసులో వివరాలు సమర్పించేందుకు ప్రాసిక్యూషన్ సమయం కోరడంతో హైకోర్టు ధర్మాసనం కేసును ఈనెల 7వ తేదీకి వాయిదా వేసింది. హైకోర్టులో కేసు పెండింగ్‌లో ఉండగానే, ఆ ముగ్గురు ఈ నెల 2వ తేదీన సుప్రీంకోర్టులో వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు.



నమస్తే హైదరాబాద్ : చీరాల: సోమవారం చీరాల ఆర్డీవో కార్యాలయం నందు ఆర్డీవో చంద్రశేఖర్ ని మరియు మున్సిపల్ కార్యాలయం నందు మున్సిపల్ కమిషనర్ అబ్దుల్ రషీద్ ని, మాజీమంత్రి డాక్టర్ పాలేటి రామారావు ఆధ్వర్యంలో నాయకులు మరియు రైతులు చీరాల పురపాలక సంఘం పరిధిలోని మురుగునీరు సమస్య గురించి వారి కార్యాలయాలలో కలవడం జరిగింది, ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పాలేటి రామారావు మాట్లాడుతూ చీరాల పురపాలక సంఘంలోని మురుగునీరు, డయింగ్ నుంచి వచ్చేటువంటి వ్యర్థములు అన్ని చీరాల దండుబాట మీదగా విజయనగర కాలనీ వద్ద ఈపురుపాలెం స్ట్రైట్కట్లో కలుస్తున్నాయని, ఈ మురుగునీరు స్ట్రైట్ కట్లో కలవడం వల్ల రైతులు ఎంతగానో ఇబ్బంది పడుతున్నారని, ఈపురుపాలెం స్ట్రైట్ కట్ మీద రెండు ఎత్తిపోతల పథకాలు ఉన్నాయి అని అవి అక్కయపాలెం ఎత్తిపోతల పథకం మరియు గవినివారిపాలెం ఎత్తిపోతల పథకం అందులో ఒకటి మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు మంజూరు చేయగా ఇంకోటి ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు మంజూరు చేశారు అని అన్నారు, ఈ రెండు ఎత్తిపోతల పథకాల ద్వారా సుమారుగా పదివేల ఎకరాలు సాగు చేయుట జరుగుతుందని



కానీ ఇటీవల కాలంలో ఈ స్ట్రైట్ కట్ లోకి చీరాల పురపాలక సంఘం పరిధిలోని మురుగునీరు మరియు వ్యర్థాలు కలవటం వల్ల కలుషితం అయి,ఈ కలుషితము అయిన నీరు ఈ రెండు ఎత్తిపోతల పథకాల ద్వారా పిట్టువారిపాలెం,పచ్చ మొగిలి, విజయలక్ష్మిపురం, గవినివారిపాలెం, కొత్త వాడరేవు,బుర్లవారిపాలెం వాకవారిపాలెం, కొత్తపేట, పాపాయిపాలెం మరియు చెల్లారెడ్డిపాలెం గ్రామాలకు సంబంధించిన పొలాలు అన్నీ ఈ కలుషిత నీరు వల్ల పంటలు పాడవుతున్నాయని, అలానే ఈ గ్రామాలలో ఈ వ్యర్థముల వలన తాగునీరు కూడా కలుషితమవుతున్నాయని, ఆ నీరు పశువులు తాగుట కూడా ఉపయోగపడటం లేదని అలాంటి ఆ కలుషిత నీరు తాగి ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారని ఆయన అన్నారు, కాబట్టి చీరాల పురపాలక సంఘం పరిధిలో లోని మురుగునీరు మరియు వ్యర్థపదార్థాలు ఆ స్ట్రైట్కట్లో కలవనీయకుండా చూడాలని అధికారులను కోరారు. లేదంటే ముఖ్యమంత్రి గారికి ఫిర్యాదు చేస్తామని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు మరియు అన్ని గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## అర్జీలు పునరావృతం కాకుండా శాశ్విత పరిష్కారం చూపాలి



నమస్తే హైదరాబాద్ :
పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా వచ్చిన అర్జీలను నిర్ణీత గడువులోపు చట్ట పరిధిలో విచారించి పరిష్కరించాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర, పి జి ఆర్ ఎస్ సెల్ ఎస్సై, ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.లి

## తిరునాళ్ల మహోత్సవంలో పాల్గొన్న శాసనసభ్యులు కన్నా గారు



నమస్తే హైదరాబాద్ : సత్తెనపల్లి రూరల్ మండలం కంకణాలపల్లి గ్రామం వావిలాల నగర్ లో ముత్తి మారియమ్మన్ అమ్మవారి తిరణాల మహోత్సవంలో పాల్గొని. ప్రత్యేక పూజలు నిర్వహించిన. సత్తెనపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు. శ్రీ కన్నా లక్ష్మీనారాయణ గారు ఈ కార్యక్రమం లో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## అధికారులు... బోర్డును సరి చేయండి!



నమస్తే హైదరాబాద్ :
మేదరమెట్ల లోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ ప్రధాన ద్వారం నందు మార్కెట్ యార్డ్ ను తెలిపే బోర్డు ఒక పక్కకు క్రిందకు వేలాడుతూ జారింది. గత సంవత్సరాల నుంచి బోర్డు ఇలానే ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇంతవరకు అధికారులు కూడా పట్టించుకున్న దాఖలు లేవని వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బోర్డును సరి చేయాలని కోరుతున్నారు.

## బుద్ధజయంతి సందర్భముగా శ్రీ యోగవిద్య ప్రాణ శక్తీ ఫౌండేషన్ , ఆంధ్రప్రదేశ్ అద్వార్యంలో మెగా మెడిటేషన్ -ఆచార్య కమలరాజు



వైశాఖపౌర్ణమిని బుద్ధజయంతిగా కూడా వ్యవమరించడం తెలిసిందే. వైశాఖ పౌర్ణమి రోజు బుద్ధునికి మహా ప్రీతికరమైన రోజు. ఆయన జననం, బుద్ధుడిగా మారడం, నిర్యాణం చెందడం%ౌ% మూడూ కూడా ఈ పౌర్ణమినాడే జరిగాయని చెబుతారు. అందుకే ఆధ్యాత్మిక సాధకులకు మరియు ప్రతిఒక్కరికి ఎంతో శక్తినిస్తుందని , ఆయనను ఆరాధించే సకలజీవులకు వైశాఖ పౌర్ణమి రోజు పరమపవిత్రం.అమరావతిలో కాలచక్ర ధ్యానబుద్ధ విగ్రహము ఎదురుగా ఉన్న ధ్యానబుద్ధ మందిరములో వైశాఖ పౌర్ణమి రోజు అనగా మే 12 న జరగబోవు ప్రాణశక్తి యోగ శిబిరంలో పాల్గొనదలిచినారు 9347887900 అనే చరవాణి ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకొవాలని తెలిపారు.

# సినిమా



## ఆవులకు మరణశాసనాన్ని రాస్తున్న ప్లాస్టిక్ వ్యర్థాలు..



ప్లాస్టిక్ వినియోగం ప్రజల ఆరోగ్యాన్ని మాత్రమే కాదు పరిసరాలకు కూడా హానికరం. అయినప్పటికీ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించలేకపోతున్నాము. ప్లాస్టిక్ లేనిదే మనిషి జీవితం లేదు అన్నంతగా రోజులున్నాయి. వాటిని ఉపయోగించన తర్వాత బయట పదేస్తున్నాం. ఇవి మట్టిలో కలవవు. వీటిని మూగ జీవాలు తినే ఆహారం అని భ్రమపడుతున్నాయి. వీటిని తిని ప్రాణాలు కోల్పోతున్నాయి. ఇందులో ఆవుల సంఖ్య అత్యధికం. ఇది ఇప్పుడు ఏర్పడిన సమస్య కాదు. చాలా సంవత్సరాలుగా పరిష్కారం లేని సమస్యగా సాగుతూనే ఉంది. ఆవులు ప్లాస్టిక్ తినడం మంచిది కాదని అందరికీ తెలుసు. అయినా సరే ఆవులు ప్లాస్టిక్ ని తినకుండా చేయలేకపోతున్నాం. ఈ రోజు అవులకు ప్లాస్టిక్ ఏ విధంగా ప్రమాదకరమో అనేది తెలుసుకుందాం..నేటికీ ప్లాస్టిక్ అనేక పశువుల మరణాలకు కారణమవుతోంది. మేత మేసే సమయంలో ఆవులు రోడ్లపై పడి ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను తినే ధోరణి రోజు రోజుకీ పెరుగుతోంది. ప్లాస్టిక్ తినడం వల్ల చనిపోయిన జంతువుల కళేబరాలను కాకులు, గద్దలు కూడా ముట్టుకోవు. అంతే కాదు ఆవులను ప్లాస్టిక్ తినవద్దని మనం చెప్పలేము. కనుక వాటి వాడకాన్ని తగ్గించడం ద్వారా మనం ఈ సమస్యను నివారించవచ్చు. మనం వీలైనంత వరకు ప్లాస్టిక్‌లోని ఆహారాన్ని నిల్వ చేసి బయట పడవేసే పద్ధతికి గుడ్ బై చెప్పాలి. జంతువులకు ఆహారంగా ప్లాస్టిక్ సంచుల్లో పెట్టడం వాటిని పారవేయడం మానేయాలి. అప్పుడే ఈ సమస్యను కొంత మేర అయినా తగ్గించడం సాధ్యమవుతుంది.

ఆవులకు ప్లాస్టిక్ తింటే ఏమవుతుందో తెలుసా?

కడుపులో ప్లాస్టిక్‌లు జీర్ణం కావు, దీనివల్ల పశువులు చనిపోతాయి. ప్లాస్టిక్ వ్యర్థాలు తినడం వల్ల చనిపోయే జంతువులలో.. ఆవుల సంఖ్య పెరిగింది. ఆవుల దవడల నిర్మాణం వలన వాటికి తాము ఏమి తింటున్నాయో తెలియదట. ఆవులు ఆహారాన్ని నమిలినప్పటికీ.. వాటి పెదవులు వ్యర్థాలను గుర్తించేంత సున్నితంగా ఉండవు. దీని కారణంగా ఆవులు ప్లాస్టిక్‌ను తినేస్తున్నాయని గ్రహించవు. పైగా ఆవులకు జీర్ణ కాని ఆహారాన్ని వాంతి చేసుకునే త్వతం లేదు. కనుక ఆవుల కడుపులోకి చేరుకున్న ప్లాస్టిక్ రోజు రోజుకీ పేరుకు పోయి.. వాటి కడుపులో మిగిలిపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు ఇతర ఆహారాన్ని తినడానికి వీలు లేకుండా చేస్తాయి. చనిపోయిన ఆవుల కడుపులో ప్లాస్టిక్ వ్యర్థాలు మాత్రమే కాదు, పదునైన ఇనుప ముక్కలు, మేకులు కూడా కనిపిస్తున్నాయి. ఇటువంటి లోహ వ్యర్థాలు ఆవుల కడుపు , ప్రేగులలోకి ప్రవేశించి వాటి మరణానికి కారణం అవుతున్నాయి.

## రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ ఇండియన్ ఐడల్ 12 విజేత..

ప్రముఖ ఇండియన్ ఐడల్ 12 విజేత పవన్‌దీప్ రాజన్ రోడ్డు ప్రమాదానికి గురయ్యాడని తెలుస్తుంది. అతను ప్రయాణిస్తున్న కారు ప్రమాదానికి గురయ్యిందని తెలుస్తుంది. ఈ ప్రమాదంలో పవన్‌దీప్ తీవ్రంగా గాయపడ్డాడని తెలుస్తుంది. ఇందుకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. ఇండియన్ ఐడల్ సీజన్ 12 విజేత పవన్‌దీప్ రాజన్ ప్రయాణిస్తున్న కారు మే 5న ఉత్తరప్రదేశ్‌లోని అమ్రోహాలో జాతీయ రహదారి 9పై ప్రమాదానికి గురయ్యింది. ఈ ప్రమాదం సోమవారం ఉదయం 3:40 గంటల సమయంలో గజ్రౌలా పోలీస్ స్టేషన్ సమీపంలో జరిగిందని తెలుస్తుంది.

పవన్‌దీప్ తన స్నేహితుడు అజయ్ మెహ్రా, డ్రైవర్ రాహుల్ సింగ్‌తో కలిసి ఉత్తరాఖండ్‌లోని చంపావత్ నుంచి నోయిడాకు కారులో ప్రయాణిస్తుండగా, రహదారిపై ఆగివున్న ఐషర్ క్యాంటర్ ట్రక్కును వెనుక నుండి ఢీకొట్టింది. డ్రైవర్ రాహుల్ సింగ్ నిద్రమత్తులో ఉండటం వల్ల కారు అదుపు తప్పి ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ఈ ప్రమాదంలో పవన్‌దీప్‌కు రెండు కాళ్లు, ఒక చేయి, తలకు గాయాలతో పాటు కొన్ని ఎముకలు విరిగాయని తెలుస్తుంది. అతనితో పాటు ప్రయాణిస్తున్న ఇద్దరు స్నేహితులు కూడా తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు, పోలీసుల సహాయంతో వారిని వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించారు, ఆ తర్వాత మెరుగైన చికిత్స కోసం నోయిడాలోని ఫోర్టిస్ ఆసుపత్రికి రిఫర్ చేశారు. ప్రస్తుతం పవన్‌దీప్ ఆరోగ్యం స్థిరంగా ఉందని, ఆర్థోపెడిక్ టీమ్ పర్యవేక్షణలో వరుస శస్త్రచికిత్సలు జరుగుతున్నాయని ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. పవన్‌దీప్ రాజన్ ఇండియన్ ఐడల్ 12లో విజేతగా నిలిచారు. అంతకుముందు 2015లో ది వాయిస్ ఇండియా విజేతగా కూడా గెలుపొందాడు.




## సేల్స్‌లో ఆ మారుతీ కారు నయా రికార్డు..




యూజ్డ్ కార్లపై ఇటీవల విడుదలైన నివేదిక ప్రకారం మారుతీ కంపెనీ ఒకే రోజులో 800కి పైగా బాలెనో కార్లను డెలివరీ చేసింది. కొనుగోలుదారులకు అగ్ర ఎంపికలలో మారుతి సుజుకి బాలెనో ఉంది. ఇది హ్యుందాయ్ గ్రాండ్ ఐ10, రెనాల్ట్ క్విడ్‌లతో పాటు డిమాండ్‌లో అగ్రస్థానంలో ఉంది . బెంగళూరు, ముంబై, పూణే, ఢిల్లీ ఎన్‌సీఆర్ వంటి నగరాల్లోని కొనుగోలుదారులు అక్షయ తృతియ సందర్భంగా భారీగా కార్లను కొనుగోలు చేశారని నివేదికలో వెల్లడించారు. ఆ రోజు అహ్మదాబాద్, చెన్నై కూడా ఈ రోజు రికార్డు స్థాయిలో అమ్మకాలకు దోహదపడ్డాయి.

యూజ్డ్ కార్ల విభాగంలో బాలెనో ప్రేక్షకుల అభిమాన కారుగా నిలిచింది. ప్రీ-ఓన్డ్ విభాగంలో మారుతి సుజుకి ఆధిపత్యాన్ని బలోపేతం చేసింది. వాస్తవానికి గత నెలలో మొత్తం డెలివరీలలో మారుతి, హ్యుందాయ్, హోండా కలిసి 63 శాతం వాటాను సొంతం చేసుకున్నాయి. అలాగే చాలా మంది యూజ్డ్ కార్ల కొనుగోలుదారులకు పెట్రోల్ ఎంపిక ఇంధనంగా కొనసాగుతోంది. డెలివరీ చేసిన వాహనాల్లో 85 శాతానికి పైగా ఈ కార్లే ఉన్నాయి. స్టైల్ విషయానికి వస్తే తెలుపు, గ్రే, ఎరుపు రంగులను వినియోగదారులు అమితంగా ఆకర్షిస్తున్నాయని పేర్కొంటున్నారు. అమ్మకాల్లో ఇవి దాదాపు 60 శాతానికి పైగా ఉన్నాయి. ఫైనాన్సింగ్, ఎక్స్ఛేంజ్ స్కీమ్స్ వల్ల కూడా యూజ్డ్ కార్లకు డిమాండ్ పొందుతున్నాయి. లోన్-బ్యాక్డ్ కొనుగోళ్లలో 28 శాతం పెరుగుదల ఉంది. 500 కంటే ఎక్కువ మంది కస్టమర్లు తమ పాత వాహనాలను మార్చుకోవడానికి ఎంచుకున్నారంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు.

## విరాట్ రికార్డుకు ఎసరుపెట్టిన కాంతారా బాయ్!




ఈ ఐపీఎల్ 2025 సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ తరపున ఆడుతున్న కెఎల్ రాహుల్ అసాధారణమైన ప్రదర్శనతో తన అభిమానులను మంత్రముగ్ధులను చేస్తూ, బ్యాటింగ్‌లో అత్యుత్తమ స్థాయిని ప్రదర్శిస్తున్నాడు. ఇప్పటికే మూడు మ్యాచ్‌లలో మ్యాచ్ గెలిచే హాఫ్ సెంచరీలతో రాణించిన రాహుల్, ఇప్పటివరకు కేవలం తొమ్మిది ఇన్నింగ్స్‌లలోనే 371 పరుగులు చేసి ఢిల్లీ క్యాపిటల్స్ జట్టులో అగ్రస్థానాన్ని దక్కించుకున్నాడు. 33 ఏళ్ల రాహుల్ తన టీ20 కెరీర్‌లో 8,000 పరుగుల మైలురాయిని చేరుకునే దిశగా ఉన్నాడు. ప్రస్తుతం అతనికి ఆ లక్ష్యానికి చేరేందుకు కేవలం 43 పరుగులే కావలసి ఉంది. ఈ ఫామ్‌ను బట్టి చూస్తే, ఈ రోజు హైదరాబాద్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరగనున్న 55వ లీగ్ మ్యాచ్‌లోనే ఈ రికార్డును సాధించే అవకాశం ఎక్కువగా కనిపిస్తోంది. తన కెరీర్‌లో ఇప్పటివరకు 222 టీ20 ఇన్నింగ్స్‌లలో 7,957 పరుగులు చేసిన రాహుల్, ఈ మ్యాచ్‌లో 43 పరుగులు చేస్తే, టీ20 ఫార్మాట్‌లో అత్యంత వేగంగా 8,000 పరుగులు చేసిన భారత ఆటగాడిగా విరాట్ కోహ్లీని అధిగమించనున్నాడు. కోహ్లీ ఈ మైలురాయిని 243 ఇన్నింగ్స్‌ల్లో చేరగా, రాహుల్ దాన్ని కేవలం 223వ ఇన్నింగ్స్‌లోనే చేరుతూ కొత్త చరిత్ర సృష్టించాడు. ఈ విజయంతో రాహుల్, వెస్టిండీస్ దిగ్గజం క్రిస్ గేల్ (213 ఇన్నింగ్స్‌లు), పాకిస్తాన్ స్టార్ బాబర్ అజమ్ (218 ఇన్నింగ్స్‌లు) తరువాతి స్థానం దక్కించుకున్నాడు. అతని తరువాతి స్థానాల్లో విరాట్ కోహ్లీ, మొహమ్మద్ రిజ్వాన్, ఆరోన్ ఫించ్ వంటి స్టార్ ఆటగాళ్లు ఉన్నారు. ఐపీఎల్ 2025లో ఢిల్లీ క్యాపిటల్స్ విజయాల్లో రాహుల్ పాత్ర కీలకంగా మారింది. అతని 53 సగటుతో పాటు 146.06 స్ట్రైక్ రేట్, జట్టు విజయం కోసం ఎంత ముఖ్యమో చాటిచెప్పాయి. అందంతో పాటు వికెట్ కీపింగ్ బాధ్యతలు కూడా నిర్వహిస్తూ, రాహుల్ తన బహుముఖ ప్రతిభను ఢిల్లీ జట్టుకు ఉపయోగకరంగా మారుస్తున్నాడు. ఇప్పుడు ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు మొత్తం నేడు హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలో సన్‌రైజర్స్‌తో తలపడేందుకు సిద్ధంగా ఉంది. ఈ మ్యాచ్‌లో రాహుల్ బ్యాట్ నుంచి మరో అద్భుత ప్రదర్శన చూడగలమోనని అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..